# పళని

వెండికొండమీద పార్వతీ పరమేశ్వరు లిద్దరూ విలాసంగా కబుర్లు చెప్పుకొంటున్నారు ప్రక్కనే వినాయకుడు, కుమారస్వామి, యిద్దరూ కూర్చొనివున్నారు. ఇంతలో ఎక్కడినుండి ఊడిపడ్డాడో నారదమహాముని, మధురగానంతో దంపతుల ఎదుట నిలబడ్డాడు. నారదుడి గానం చెవినిపడుతూనే పార్వతి కొద్దిగా చలించింది. పరమేశ్వరుడి శిరాకు ఒదిలింది. ఈ మహానుభావుడు ఏమిచిక్కు తెచ్చిపెడతాడో

## మందరపు పద్మ, లలిత


నని యిద్దరూ హడలుకున్నారు. అనుకున్నట్టే నారదుడు వచ్చినవాడు వచ్చినట్టుండక, పార్వతీదేవి చేతిలో అరటిపండొకటి పెట్టి, దంపతు లిద్దరికీ బహువినయంతో నమస్కరించి, మందహాసంతో చల్లగా జారుకున్నాడు! ఇంకనేం! నాటకానికి నాంది ప్రారంభమైంది.


నారదమహాముని అలా కాలు కాస్త అవతలపెట్టగానే, వినాయకుడు, కుమారస్వామి యిద్దరూ, అరటిపండుకోసం చేతులుజాపేరు. అందులో ఎవరికి దాన్నివ్వడం? చిన్నపిల్ల లాయెను! చెరిసగం త్రుంచియిస్తే వొప్పుకోరు. పండు పండే కావాలంటారు. అనుకున్నంతా అయింది! నారదుడువచ్చాడంటే ఏదో తగువు తెచ్చాడన్న మాటే. అందుకోసరమే అతనికి కలహాభోజనుడన్న పేరు కూడా వచ్చింది. దెబ్బలాటే అతనికి భోజనం. పండుకోసరం, యిద్దరన్నదమ్ములు తన్నులాడుకోవడంచూసి పార్వతీ పరమేశ్వరు లిద్దరికీ ఏమీ పాలుపోలేదు.

చివరికి పార్వతి కాస్తఆలోచించి కుమారు లిద్దరినిచూసి "నాయనలారా! మీరిద్దరూ ఇలా తగువులాడుకోవడం ఏమీ బాగుండలేదు. మీకొక చిన్నపోటీని ఏర్పాటు చేస్తాను అందులో గెలిచిన వాడికీ పండు యిస్తాను" అన్నది. దానికిద్దరన్నదమ్ములూ అంగీకరించి, పోటీ పరీక్ష ఏమిటో చెప్పమని వేధించడం మొదలుపెట్టేరు.

పార్వతీదేవి పోటీపరీక్ష చెప్పసాగింది: "మీరిద్దరూ ముల్లోకాల చుట్టూ ప్రదక్షిణంచేసి రావాలి. ఎవరు ముందువస్తారో, వాళ్ళు గెలిచినట్లు, వాళ్ళకే ఈ పండుయిస్తాను" అన్నది. పోటీపరీక్ష విన్నదే తడవుగా, కుమారస్వామి ఆరుముఖాలు ఆనందంతో విప్పారినాయి. వినాయకుడి ముఖం వెల వెల పోయింది! అతని గుండెల్లో రాయిపడింది!

విఘ్నేశ్వరుడి వాహనం ఎలుక. తన స్థూలదేహానికితోడు దిక్కుమాలిన వాహనంకూడా అలాగే ఏడిసింది! లంబోదరంతో, ఆ చిన్న ఎలుకమీద ఎక్కి, ముల్లోకాలూ ప్రదక్షిణంచేసి రావాలి అంటే మాటలా? అదీపోనీ, తనమట్టుకు తాను ఏదోచేసిరావాలంటే అదొకదారి. తాపీగా కావలసినంత వ్యవధి తీసుకుని, ఆ ప్రదక్షిణ మేదో పూర్తిచేసి వచ్చేవాడు. మరి పోటీ

చర్మపు బాధలకన్నిటికి
"సైబాల్"
చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనియై త్వరితంగా కుదుర్పుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది
బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.
"రమణీస్ బేబీ గ్రైప్"


తయారుచేయువారు
ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.
డిస్ట్రిబ్యూటర్లు
సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికింద్రాబాద్.
బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ

# పళని

పరీక్ష! తమ్ముడికి కడ్డీలాంటి శరీరానికి తోడు, వాహానం కూడా కలిసివచ్చింది అతడి వాహానం చక్కటి రంగురంగుల నెమలి!

కుమారస్వామి కులుకు చెప్ప తరం కాదు! "ఎలాగూ అన్న ఓడి పోతాడు, నేనే గెలిచితీరుతాను" అని అతగాడికి అహంకారం పట్టుకున్నది. ఆ అరటిపండు ఎలాగూ తనదేనన్న ధీమాతో చకచకా ముల్లోకాలనూ చుట్టి రావడం మొదలుపెట్టేడు

వినాయకుడికి తమ్ముడిసంతోషం చూడగానే వెఱ్ఱెత్తినట్టయింది అతని కేమి చేయడానికి తోచిందికాదు దిక్కుతోచక వెండికొండ పరిసరాల లోనే చతికిలపడ్డాడు న్యాయంగా పరీక్షకు నిలబడితే, ఎలాగూ తను ఓడిపోతాడు. అనవసరంగా, తన దేహాన్ని, ఎలుకమీద పడేసి, రొప్పుతూ రోజుతూ, ప్రయాణం చెయ్యడం అతగాడికి సుతరామూ నచ్చలేదు. ఎదురుగ్గావున్న ఎలుకను మింగివేయాలన్నంత కోపం ముంచుకువచ్చింది


వినాయకుడికంత బొజ్జవున్నా బండబ్బాయిమాత్రం కాదు! అత నికి కూర్చుని ఆలోచించగా, చక్కటి ఆలోచన మెరపులా తట్టింది. అతడి కళ్లు సంతోషంతో నాట్యం చేశాయి. వెంటనే గబగబా తల్లితండ్రులవద్దకు ఆయాసపడుతూ పరుగెత్తిపోయాడు "ప్రపంచానికంతకూ మీరే తల్లిదండ్రులు కనుక, మీ చుట్టూ ప్రదక్షిణంచేస్తే ముల్లోకాలు చుట్టివచ్చినట్టే!" అంటూ తల్లిదండ్రులచుట్టూ తిరిగి, పాదాలకు భక్తితో ప్రణమిల్లాడు.

వినాయకుడు చేసిన యుక్తికి పార్వతీదేవి మనస్సు సంతోషంతో పరవళ్లుత్రొక్కింది బొజ్జగణపయ్య బుద్ధి కావిడ ముక్కున వేలేసుకుని, ముద్దుగా అతని తల నిమురుతూ, అరటిపండు చేతిలో పెట్టింది! పాపం! కుమారస్వామి నిజంగా ముల్లోకాలనూ చుట్టివచ్చేవేళకు, వినాయకుడు అరటిపండు కాస్తా గుటకాయస్వాహా చేసి కూర్చున్నాడు! కుమారస్వామి, ఆయాసపడుతూ అరటిపండుకోసరం చెయ్యిచాపేడు. అమ్మప్రక్కన కూర్చున్న వినాయకుడు ముసిముసినవ్వులు నవ్వేడు. పార్వతీదేవి విచారంతో అసలు విషయం తెలియజేసింది.

కుమారస్వామి కోపం కట్టలు తెంచుకున్నది. కోపంతో వినాయకుడివైపు తిరిగి, "పిరికిపందవు! న్యాయంగా పరీక్ష గెలవలేక, వాళ్ళను మోసగించి పండు తిన్నావు నీకెప్పుడూ తిండిరంధేగా" అన్నాడు జాలిగా తల్లిదండ్రులవైపు తిరిగి "తల్లిదండ్రులు మీరు, చిన్నకొడుకునన్న ముద్దయినా లేకుండా, వాడికి అన్యాయంగా పండు యిచ్చేసి కూర్చున్నారు" అని వెనక్కు తిరిగిచూడకుండ, చరచరా ఒక కొండమీద తన స్థిర నివాస మేర్పరచుకున్నాడు.

ఎంతయినా కన్న కడుపేమో! పార్వతీదేవి కొడుకును చూడకుండ వుండలేకపోయింది. దీని కంతటికీ కారణమైన నారద మహామునికి మనస్సులోనే మంగళహారతులు నాలుగుపాడింది పరమేశ్వరుడితో పోరిపోరి చివరికిద్దరూ కుమారస్వామి వుండే కొండ చేరుకున్నారు వెళ్ళగానే కుమారస్వామిని కౌగలించుకొన్నారు ఇద్దరూ ఒకేకంఠంతో "వెఱ్ఱివాడా! మామీద అలిగి వెళ్ళిపోతావా' పళమ్ నీ (పళమ్‌నీ=నీవే ఫలానివి) ్రకొకఫలమేమిటి చెప్పు?" అని సముదాయించేరు. కుమారస్వామి కుఱ్ఱతనం మాత్రం విడిచి పెట్టలేదు. ఆ కొండమీద అలాగే వుండిపోయాడు ఆ 'ఫళమ్ నీ'యే నేటి పళని

పళని గురించి పసందైన కథ విన్నారు కదా! ఇది దక్షిణదిశ వున్న గొప్ప పుణ్యక్షేత్రాలలో ఒకటి కొండమీది కుమారస్వామి చూడడానికి కనులపండువుగా వుంటాడు. మీరెప్పుడైనా తప్పకచూడండి. ★


లల్లూరాం అండ్ కంపెనీ

(స్థాపితము 1928)

ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు సరసమైన ధరలకు ప్రసిద్ధిచెందిన

* ఇనుప పెట్టెలు * ఉక్కుబీరువాలు

* క్యాషు బాక్సులు

లల్లూరాం అండ్ కో,

వెలగలేటవారి వీధి, : : విజయవాడ - 1.

క్రొత్త షోరూమ్ - మారుతి సినిమా ఎదురుగా,